## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :154 | శుక్రవారం, జనవరి 3, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2





## ఏపీ ఎం డిసికి 1000 కోట్లు నష్టం?

# నాయకులకి వెయ్యి కోట్లు ఆదాయం!

- మీడియేటర్లకు ఎంత...??
- ఉన్నత అధికారులకు ఎంత..??
- లోకల్ లో జోల పాట పాడుతూ, లాలూచీ పడుతున్న నాయకులు కు ఎంత...??
- ఒక బడా ఎక్స్పోర్టర్కు దోచి పెట్టడానికి లోపాయికారి ఒప్పందంతో ఏపీ ఎం డి సి యాజమాన్యం బెరైటీస్ ముడిఖనిజం అయినటువంటి సి&డి గ్రేడ్ ధర తగ్గించి 60 లక్షల టన్నులకు టెండర్లను పిలవడం జరిగింది..!!
- ఏపీఎండీసీ సంస్థలో అవినీతి పరాకాష్టకు చేరినది,సంస్థ కు సుమారు 1000 కోట్ల నష్టం చేకూర్చి ఒక బడా ఎక్స్పోర్టర్కు అందినకాడికి ఖనిజం మొత్తం ఒకేసారి దోచిపెట్టడానికి రంగం సిద్ధం చేశారు

**అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ జనవరి 2 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబుళవారిపల్లి పల్లి మండలం మంగంపేట గ్రామ పంచాయతీ నందు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బెరైటీస్ ఖనిజం లభిస్తున్నది ఈ ఖనిజాన్ని ఆంధ్రప్రదేశ్ ఖనిజాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సుమారు 50 సంవత్సరాల నుండి బెరైటీస్ ఖనిజాన్ని వెలికి తీసి ప్రపంచ దేశాలకు ఎగుమతులు చేస్తున్నారు దీనివలన ఏపీఎండీసీ సంస్థ కు వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది, అయితే ఈ మధ్య కాలంలో అధికారులు తీసుకుంటున్న లోపాయికారి ఒప్పంధాల వలన ఖనిజాభి వృధి సంస్థకు వందల కోట్ల రూపాయలు నష్టం వాటిల్లుతుంది దీని వలన సంస్థ మనుగడ ప్రస్నార్ధకం అవుతుంది అని వారు ఆవేదన వ్యక్తం

(మిగతా 2వ పేజీలో)

# బ్రాండ్‌గా తెలంగాణ!

- ట్రాఫిక్ నుంచి డ్రగ్స్, గంజాయి నియంత్రణ వరకూ
- అన్నింట్లో మన రాష్ట్రం ప్రత్యేకతను చాటాలి
- ఠాణాకో క్యూఆర్ కోడ్.. స్కాన్ చేసి ఫిర్యాదులు
- వాటిని క్రోడీకరించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది
- పేదలైనా, ధనికులైనా చట్టం, న్యాయం ఒకేలా ఉండాలి
- ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ టెక్నాలజీని వాడాలి
- ఒకే గొడుగు కిందకు హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి
- ప్రభుత్వంపై ప్రజలకు ఒక భరోసాను కల్పించాలి
- పోలీసు ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం



హైదరాబాద్, జనవరి 2 : "రాష్ట్రవ్యాప్తంగా పోలీసు స్టేషన్లలోని సిబ్బంది పనితీరు, వ్యవహార శైలిపై ఎప్పటికప్పుడు నివేదికలు సేకరించాలి. ఇందుకోసం ప్రతి పోలీస్ స్టేషన్‌కు ఒక 'క్యూఆర్' కోడ్ ఇవ్వాలి. ఫిర్యాదు చేయడానికి ఎవరైనా పోలీసు స్టేషన్‌కు వెళ్లారని అనుకుందాం. అప్పుడు అక్కడి సిబ్బంది వారితో వ్యవహరించిన విధానాన్ని తెలిపేందుకు ఈ క్యూఆర్ కోడ్ ఉపయోగపడనుంది. దానిని స్కాన్ చేయగానే.. ఫోన్‌లోనే పలు ప్రశ్నలతో కూడిన ఒక పేజీ రావాలి. సంబంధిత వ్యక్తులు తమ అభిప్రాయాన్ని అందులో నమోదు చేస్తారు. ఇలా వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి, వాటిపై ప్రభుత్వం ఒక నిర్ణయం.. ఆపై చర్యలు తీసుకుంటుంది" అంటూ పోలీసు శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. న్యాయం విషయంలో పేద, ధనిక అనే తేడా లేకుండా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పేదవారైనా, ధనికులైనా ప్రభుత్వానికి అందరూ సమానమేనని, ఎట్టి పరిస్థితుల్లో న్యాయం ఏ ఒక్కరికీ చుట్టంగా వ్యవహరించకూడదని వ్యాఖ్యానించినట్టు తెలిసింది. నూతన సంవత్సరం సందర్భంగా తనను కలిసేందుకు వచ్చిన వివిధ శాఖల ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యాలతోపాటు ప్రభుత్వంపై ప్రజలకు ఒక భరోసా కల్పించేందుకు అవలంభించాల్సిన విధానాలను వివరించారు. "ట్రాఫిక్ నియంత్రణ నుంచి మహిళల రక్షణ, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, డ్రగ్స్, గంజాయిని అరికట్టే అంశం వరకూ ప్రతీ విషయంలో తెలంగాణ ఒక బ్రాండ్‌గా మారాలి. అందుకోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం. ఇతర రాష్ట్రాలు కూడా ఏదైనా అంశంపై అధ్యయనం చేయాలంటే రాష్ట్రంవైపు చూడాలి. ఆ విధంగా రాష్ట్రాన్ని ఒక బ్రాండ్‌గా తయారు చేద్దాం" అని సీఎం రేవంత్ రెడ్డి పలు శాఖల ఉన్నతాధికారులకు నిర్దేశించారు. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధిలో శాంతిభద్రతల విభాగానిదే కీలకపాత్ర అని, ఈ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసు శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి కట్టడికి మరింత పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, తెలంగాణను గంజాయి లేని రాష్ట్రంగా మార్చాలని తేల్చి చెప్పారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని, ఇప్పటికే అందుబాటులో ఉన్న 'షీ టీమ్'లను మరింత పటిష్ఠం చేయాలని చెప్పారు. మహిళలకు ప్రభుత్వంపై ఒక భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు

(మిగతా 2వ పేజీలో)




## వేసవి సెలవుల అనంతరం

# తల్లికి వందనం


- త్వరలోనే రైతులకు 'అన్నదాత సుఖీభవ'.. కేంద్రం పెంచిన 10 వేలకు మరో పది వేలు
- కలిపి రూ.20 వేలు ఇద్దామన్న చంద్రబాబు.. నిధుల లభ్యతను బట్టి 'ఆడబిడ్డల నిధి' కూడా..
- మత్స్యకారులకు ఇరవై వేలు ఏప్రిల్‌లో .. హామీలు అమలు చేద్దామన్న ముఖ్యమంత్రి

అమరావతి : వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభమయ్యే సమయంలో 'తల్లికి వందనం' అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. గురువారం కేబినెట్ సమావేశంలో దీనిపై కీలక చర్చ జరిగింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం .. ఆర్థిక ఇబ్బందులు తీవ్రంగా ఉన్నా ఇచ్చిన హామీలు ఇప్పటికే కొన్ని అమలు చేశామని, మిగతా హామీలనూ వరుస క్రమంలో అమలు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. బడికి వెళ్లే పిల్లలందరికీ 'తల్లికి వందనం' పేరుతో రూ.15వేల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ పథకానికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రులు కోరారు. వేసవి సెలవుల తర్వాత తిరిగి పాఠశాలలు తెరిచేసమయంలో తల్లుల ఖాతాలో 'తల్లికి వందనం' డబ్బులు వేస్తామని చంద్రబాబు తెలిపారు. వాగ్దానం ప్రకారం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ డబ్బులు ఇస్తామని ప్రకటించారు. ఆలస్యం అవుతుందేమో అని కొందరు మంత్రులు సందేహం వ్యక్తం చేశారు. 'పాఠశాలల్లో హాజరు డెబ్బై శాతం ఉన్న పిల్లలకు 'తల్లికి వందనం' కింద డబ్బులు ఇస్తామని ప్రకటించాం. ఈ విద్యా సంవత్సరంలో హాజరు చూసి అర్హత ఉన్నవారికి తిరిగి పాఠశాలలు తెరిచే ముందు డబ్బులు ఇవ్వబోతున్నాం. ఇది సరైందే' అని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. 'అన్నదాత సుఖీభవ' ప?థకం కింద రైతులకు కూడా డబ్బులు త్వరలో ఇవ్వబోతున్నట్లు సీఎం తెలిపారు. 'ఈ ప?థకం కింద కేంద్రం ఇచ్చే మొత్తాన్ని రూ.పది వేలకు పెంచింది. దానికి మరో రూ.పది వేలు కలిపి రైతులకు మొత్తం రూ.20వేలు ఇస్తాం. కేంద్రం ఎన్ని వాయిదాల్లో ఇస్తే మనం కూడా అదే సమయంలో అంతే మొత్తం అన్నే వాయిదాల్లో ఇస్తాం" అని చంద్రబాబు తెలిపారు. పేదల పింఛన్లు రూ.3వేల నుంచి రూ. 4వేలు చేశామనీ, అన్న క్యాంటీన్లు తెరిచామనీ, ఉచిత వంట గ్యాస్ సిలిండర్ ప?థకం అమలు చేశామంటూ ఇప్పటిదాకా అమలుచేసిన హామీల గురించి సీఎం వివరించారు. అలాగే.. అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టులను పట్టాలు ఎక్కించామని తెలిపారు. చేపలు గుడ్లు పెట్టే సమయంలో మత్స్యకారులు వేటకు వెళ్లకుండా ఇచ్చే మొత్తం

(మిగతా 2వ పేజీలో)

# సుదీర్ఘకాలం విచారణా?

- దర్యాప్తు పేరుతో నిందితుల స్వేచ్ఛను అడ్డుకోలేం
- ఫోన్ ట్యాపింగ్ కేసులో తిరుపతన్న
- బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు
- 4 నెలల్లో దర్యాప్తు పూర్తవుతుంది: ప్రభుత్వ లాయర్



న్యూఢిల్లీ, జనవరి 2: ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న అదనపు ఎస్పీ తిరుపతన్న బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో తిరుపతన్న పాత్రపై సుదీర్ఘకాలంపాటు దర్యాప్తు కొనసాగడం సరికాదని తెలిపింది. దర్యాప్తు పేరుతో పిటిషనర్ స్వేచ్ఛను అడ్డుకోలేమని పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి జైలులో ఉన్న తిరుపతన్న.. తనకు బెయిల్ మంజూరు చేయాలని తొలుత తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ తిరస్కరణకు గురి కావడంతో గతేడాది అక్టోబర్ 20న సుప్రీంకోర్టులో అప్పీలు చేశారు. రాష్ట్రప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన ధర్మాసనం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ కేసుపై గురువారం

(మిగతా 2వ పేజీలో)



# అందుకే ఇంటర్‌తో ఆపేశాను

## విజయవాడ బుక్ ఫెస్టివెల్‌లో పవన్ కల్యాణ్

నేను కోరుకున్న చదువు పుస్తకాల్లో కానీ... క్లాస్‌రూంలో కానీ లేదని, అందుకే ఇంటర్‌తో చదువు ఆపేశానని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 35వ బుక్ ఫెస్టివల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరుకూరి రామోజీరావు సాహిత్య వేదికపై ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. పుస్తకాలు ఉంటే ఇక ఉపాధ్యాయుల అవసరం కూడా ఉండదనిపిస్తుందని వ్యాఖ్యానించారు. ఇంటర్‌తోనే చదువు ఆపేశానని... కానీ పుస్తకాలను చదవడం మాత్రం ఆపలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. తాను చదువుకోలేకనో లేక మార్కులు తెచ్చుకోలేకనో చదువు ఆపలేదన్నారు. బాగా చదివేవాడినని.. కానీ తాను కోరుకున్న చదువు పుస్తకాల్లో లేదన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ కూడా స్కూల్‌కు వెళ్లకుండానే ఇంటివద్ద నేర్చుకున్నాడని పుస్తకాల్లో చదివినట్లు చెప్పారు. ఆయన ప్రేరణతో అదే బాటలో ముందుకు సాగానన్నారు. తనకు తన తల్లిదండ్రుల వల్ల పుస్తక పఠనం అలవాటైందన్నారు. తాను ఎక్కడైనా కోటి రూపాయలు ఇచ్చేందుకు ఆలోచించను కానీ... పుస్తకం ఇవ్వాలంటే మాత్రం ఆలోచిస్తానన్నారు. ఎవరికైనా నా పుస్తకం ఇవ్వాలంటే సంపద మొత్తం ఇచ్చినట్లుగా ఉంటుందన్నారు. ఎవరైనా పుస్తకాలు అడిగితే కొనిస్తాను తప్ప తన వద్ద ఉన్న పుస్తకాలను మాత్రం ఇవ్వనని తెలిపారు. తనకు పుస్తక పఠనం అలవాటే లేకుంటే ఏమయ్యేవాడినో అన్నారు.



## జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సభ్యుడిగా మోతీలాల్ నాయక్

వెల్దండ,జనవరి,03(జనసముద్రం న్యూస్)

జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ(దిశ) సభ్యులుగా,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్ నాయక్ ను నియమిస్తూ కేంద్ర గ్రామీణభివృద్ధి శాఖ కార్యదర్శి పియూష్ రంజన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల అమలు తీరును అనునిత్యం పర్యవేక్షణ జరిపి ప్రజలకు అభివృద్ధిని సార్థకం చేసేందుకు తాను కృషి చేస్తానని ఆయన తెలిపారు,తన మీద ఉన్న నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన ఎంపి మల్లు రవి గారికి ఈ నియామకానికి సహకరించిన సిడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిలకు ఆయన మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మోతీలాల్ నాయక్ గారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.





## ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి చింతకాయల రాము ఆధ్వర్యంలో హమాలి వర్కర్స్ సమ్మె

జన సముద్రం న్యూస్ జనవరి 3 హుజూర్నగర్ నియోజకవర్గం అలవాల రవి

ఐ ఎన్ టి సి జిల్లా కార్యదర్శి చింతకాయల రాము మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఎగుమతులు దిగుమతులు సంబంధించిన నూతన రేట్లు ఒప్పందం అమలు చేయాలని ఒక జీవో విడుదల చేయాలి సివిల్ సప్లమ్ జిసిసి హమాలీ వర్కర్స్ యూనియన్లు డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చింతకాయల రాము రామరాజు సలికంటి జానయ్య హమాలి తదితరులు పాల్గొన్నారు మేస్త్రి లక్ష్మయ్య వెంకన్న ఎల్లయ్య నరసింహారావు వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవు

### - డీఈఓ రమేష్ కుమార్

వెల్దండ,జనవరి,03(జనసముద్రం న్యూస్)

వెల్దండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఆకస్మికంగా గురువారం రోజు తనిఖీ నిర్వహించిన డీఈఓ రమేష్ కుమార్,అనంతరం డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిత్యం సమయపాలన పాటించాలి లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు, చదువులో విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు,అదేవిధంగా రాబోయే పదో తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలో 100% రిజల్ట్ వచ్చే విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రణాళికలను రూపొందించుకోని వాటిని అమలు చేసుకోవాలని సూచించారు,అలాగే రిజల్ట్ తక్కువ వచ్చిన పాఠశాల మరియు కళాశాలలకి చెందిన ఉపాధ్యాయులపై,ప్రధానోపాధ్యాయులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు,ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రుడు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుగుణ, తదితరులు పాల్గొన్నారు



## ఉచిత వైద్య పరీక్షలు

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జనవరి 2 మెదక్ జిల్లాఈరోజు ఎల్.వి.ప్రసాద్ హాస్పిటల్ హైదరాబాద్ డాక్టర్ ఎమ్మెస్ రెడ్డి లయన్స్ కంటి హాస్పిటల్ మౌలాలి బ్రాంచ్ ఆధ్వర్యంలో శంకరంపేట మండల పరిధిలోని ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్య పరీక్షలు చేసిన పిదప అవసరం ఉన్న విద్యార్థులు కళ్లద్దాలు ఇవ్వడంతో పాటు ఇంకా ఎక్కువ సమస్య ఉన్న విద్యార్థులకు వారి హాస్పిటల్ కి వెళ్తే ఉచితంగా వైద్యం అందిస్తామని ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ ఎమ్మెస్ రెడ్డి లయన్స్ కంటి హాస్పిటల్ మౌలాలి బ్రాంచ్ హైదరాబాద్ నుండి వచ్చిన డాక్టర్స్ బృందం వారు తెలిపారు. ఈరోజు కామారం ,%బా% రాజ్య తండా, మిర్జాపల్లి, మిర్జాపల్లి స్టేషన్, చందంపేట్ నందు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. మండల విద్యార్థులకు రేపు నిర్వహిస్తామని వైద్య బృందం వారు తెలిపారు. కార్యక్రమంలో మండల ఎంఈఓ పుష్పవేని తదితరులు పాల్గొన్నారు.

# టా ప్ర డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి //జనవరి 02 జమ్మికుంట)

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఎస్ టి ఓ శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజు జమ్మికుంట పట్టణంలోని స్థానిక ఎస్ టి ఓ కార్యాలయంలో సూపరిండెంట్ కూతాడి ప్రభాకర్ చే టా ప్ర డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరింపజేయమైనది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ గౌరవాధ్యక్షులు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ టా ప్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఆర్టీసీ మరియు సింగరేణి కార్మికుల కొరకు పోరాటం చేస్తున్నటువంటి ఏకైక సంస్థ అని తెలిపినారు.కేంద్ర ప్రభుత్వం ఎన్పీఎస్ విధానాన్ని రద్దు చేయాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తాను మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండి అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు అమలు చేయకపోవడం సరియైన విధానం కాదని మాట్లాడుతూ వెంటనే అమలు చేస్తూ పెండింగ్ లో నున్న నాలుగు డీఏలను తక్షణమే విడుదల చేయాలని కోరినారు. ఆర్టీసీ సింగరేణి కార్మికులకు కనీస పెన్షన్ 15 వేల రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసినారు. కార్యక్రమములో జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగ చంద్రయ్య ,గౌరవాధ్యక్షులు శీలం మల్లేశం ,హుజురాబాద్ శాఖ



ట్రెజరరీ మండల వీరస్వామి, నాయకులు మారేపల్లి మొగిలయ్య, ముక్క ఐలయ్య ,మేక మల్ల సుధాకర్, శీలం సారా భద్ర స్వామి, ఎండి హసన్, శీలం దేవదాసు, ఖాజా మొయినుద్దీన్, బొల్లి సమ్మయ్య, కడారి విజయలక్ష్మి,మరియు ఎం శ్రీధర్, పాల్గొని,కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# ఏ ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హమాలీ కార్మికుల సమస్యలపై నిరవధిక రెండవ రోజు సమ్మె





జనసముద్రం న్యూస్ జనవరి 3 హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రవికుమార్

రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై అమాలి కార్మికులు నిరవధిక సమ్మె ది 2.01.2025 గురువారం రోజు హుజూర్నగర్ మార్కెట్ యార్డ్ సివిల్ సప్లై అమాలి కార్మికులు రెండవ రోజు సమ్మెను కొనసాగిస్తున్నారు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సివిల్స్ సప్లై అమాలి కార్మికుల వారి సమస్యలపై నిరవధిక సమ్మె కు పిలుపునివ్వడం జరిగింది అని అందులో భాగంగా హుజూర్నగర్ లో సివిల్ సప్లై హమాలీలు గోదాం ముందు రెండో రోజు సమ్మెను కొనసాగిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రెండు సంవత్సర కోసారి కూలి రేట్లు పెంచిదని గతంలో ప్రతి బస్తాకు 26 రూపాయలు చెల్లించారని నూతనంగా 2024 ఒప్పందం.ది 4.10.2024 నాడు కార్మిక సంఘాల నాయకులు సివిల్ సప్లై కమిషనర్ గారు కూర్చొని చర్చల ద్వారా జరిగిన ఒప్పందం ఒక బస్తాకు 29 రూపాయలు దసరా పండుగ సందర్భంగా





యూనిఫాం స్వీటు బోనసు బట్టలు కుట్టు కూలి మహిళలకు యూనిఫామ్ చెల్లిస్తామని కూడాఒప్పందం జరిగినా ఒప్పందం ప్రకారం జీవోను విడుదల చేయకుండా అధికారుల నిర్లక్ష్యం వహి స్తున్నారని ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి సమ్మెను నివారించి కార్మికులకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో అమాలి కార్మికులు బానోతు సైదులు పండగ ఎంకన్న పానుబోతు గోపి ఏ బాలాజీ బానోతు బిక్షం జెట్టి వెంకన్న చక్రాల ఎంకన్న గొల్ల గోపు వీరేశం ములకలపల్లి రాము గొల్లగోపు లింగమ్మ తదితరులు పాల్గొన్నారు ఇట్లు జడ శ్రీనివాస్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు

# టీబి” జబ్బు సైలెంట్ కిల్లర్

### ఖరీదైన మందులు ఉచితంగా పంపిణి





ప్రతి ఒక్కరు టీబి (క్షయ) వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి- టీబీ నోడల్ పర్సన్ -లంకా

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 02,తెలంగాణ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ద్వారా రాష్ట్ర క్షయనివారణ సంస్థ సూచనల మేరకు ఖమ్మంజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బాణోత్ కళావతి బాయ్, జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు ఆదేశాల మేరకు మధిర మండల పీ హెచ్ సి దెందుకూరు వైద్య అధికారి డా. పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ ప్రజలకు టీబీ వ్యాధిపై సంపూర్ణగా అవగాహన పర్చాలి అనే ఉద్దేశ్యంతో గురువారం ఉదయం మండలం టీబీ నోడల్ పర్సన్ ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య పారా మెడికల్ బృందం ఆధ్వర్యంలో ఇల్లూరు ఎస్సి కాలనీలో అంగన్వాడీ కేంద్రంలో ప్రజలకు టీబీ (క్షయ వ్యాధి)పై సంపూర్ణగా అవగాహన





పరచినారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరివేక్ష కులు లంకా కొండయ్య మాట్లాడుతూ “ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ “ లో భాగంగా టీబీ జబ్బు గురించి విస్తృతగా ప్రజల్లో అవగాహన పరచి టీబీ ని కంట్రోల్ చేయాలని, దీనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, టీబీ జబ్బు మానవుని శరీరంలో గోళ్లు, వెంట్రుకలకు తప్ప ఏ అవయవానికైనా రావచ్చు అని మన ప్రాంతంలో ముఖ్యం గా ఊపిరితిత్తులకు నిమ్ము గా ఎక్కువ ఎక్సరేలో తేలుతుంది అని కొండయ్య వివరించినారు. దీని విషయం ఎక్కువ రెండు వారాలు మించి విపరీతంగా దగ్గ రావటం, కళ్ళే (స్ఫూటం )పడటం రాత్రి పూట లో జ్వరం రావటం, ఆకలి మందగించటం, ఎదురు బోర (చేస్టు )బక్క చిక్కటం, తేమడా తో పాటు రక్తం పడటం ఇలాంటి లక్షణాలు వుంటే వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రభుత్వ వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు చేపించుకొని ఎక్కువ ఖరీదు కలిగిన విలువైన గవర్నమెంట్ మందులు ఉచితంగా పొంది ప్రాణాలను కాపాడు కోవచ్చు అని కొండ య్య సంపూర్ణ%శీ%గా వివరించి నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలను చైతన్య పరిచి టీబీ వ్యాదిని అరికట్టట%శీ%లో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొంటాము అని వాగ్దానం చేపించినారు. వారిలో పాల్గొన్న ప్రముఖులు పత్తేపురపు సంగయ్య, నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు కోట వెంకట్, గ్రామ యూత్ సభ్యులు కె మాధవరావు, మహదేవపురం పల్లె దవఖాన సిబ్బంది ఎమ్ ఎల్ హెచ్ పీ ఐశ్వర్య, ఎఎన్ఎమ్ పి సత్య వాణి, విజయకుమారి, అంగన్వాడీ టీచర్లు ప్రసన్న, నాగమణి జిపి సెక్రటరీ సతీష్ ఐకేపీ సిబ్బంది ఆశ కార్యకర్త కోట చంద్రకళ పాల్గొన్నారు.



## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

( జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి//జనవరి 2 హుజరాబాద్) హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేటలో జిల్లావ్యవసాయ అధికారి జొన్నలవాడి భాగ్యలక్ష్మి పంటలను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు తెలియజేశారు. వరిలో సమగ్ర ఎరువుల వాడకం లో కాంప్లెక్స్ ఎరువులు అయిన 20:20:0:13 లాంటి ఎరువులను వాడకూడదని దీనిలో 13శాతం గంధకం వలన పంటపై సల్ఫైడ్ ఇంజురీ ప్రభావంతో దెబ్బతినడం జరుగుతుందని, రైతులు అధిక ధర వుందని పొటాష్ నీ వాడడం తగ్గించారని నాటు వేసిన 30 రోజులు లోపు పొటాష్ వేయాలని తెలియజేశారు. ఒకే వరి పంట పండించే పొలాల్లో రైతులు ప్రతి యాసంగిలో జింక్ సల్ఫేట్ ని ఎకరాకి 20 కిలోలు ప్రధాన మడిలో ఆఖరి దమ్ములో తప్పక వేయాలన్నారు. నాటువేసే ముందు నారు ఆకు కోనలు కత్తిరించి నాటలన్నారు. పంటల నమోదు ప్రక్రియలో ఏఈఓ లు క్షేత్ర సందర్శన చేసినప్పుడు రైతులు సాగు చేసిన పంటలను సర్వే నెంబర్ల వారీగా వివరములు తెలియజేయాలన్నారు. దీని ఆధారంగానే కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమములో హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి చాడ భూంరెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి పొద్దుటూరి సతీష్, రైతులు మూల చంద్రశేకర్ రెడ్డి, వంగల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాముల బిక్ష కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గం

### భూక్యా జాన్సన్ నాయక్ జన్నారంమండల తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్

ఖానాపూర్ నియోజకవర్గం జనవరి 02 జన సముద్రం న్యూస్

జన్నారం మండల ప్రముఖ పాత్రికేయులు సంతోష్ నిర్వహించిన అయ్యప్ప స్వాముల బిక్ష కార్యక్రమం లో పాల్గొన్న లిబి ఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాత్రికేయులు సంతోష్ గారు పడి పూజ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషం. ఈరోజు ఇక్కడ అయ్యప్ప స్వాములకు భిక్షా లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. అయ్యప్ప స్వామి చాలా మహిమగల స్వామి. ఆయన దీవెనలు పొందని వారు ఉండరు. చాలా నిష్టతో దీక్ష చేస్తున్న స్వాములందరికీ శు భాకాంక్షలు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ తో పాటుగాబి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జన్నారం మండల తాజా మాజీ ప్రజా ప్రతి నిద్దులు నాయకులు స్వాములు పాల్గొన్నారు



## సిఐటియు ఆధ్వర్యంలో బీడీ అండ్ ఫిగర్ వర్కర్ యూనియన్ కమిటీ సమావేశం

ఖానాపూర్ నియోజకవర్గం, జనవరి 02, (జనసముద్రం న్యూస్) జన్నారం:- జన్నారం మండలం, సిఐటియు ఆధ్వర్యంలో ఇంధన్ పల్లి గ్రామ, బీడీ అండ్ సిగర్ వర్కర్స్ యూనియన్, కమిటీ సమావేశం బియ్యాల భాగ్యలక్ష్మి అధ్యక్షతన ఆ గ్రామంలో నిర్వహించారు.గురువారం ముఖ్యఅతిథిగా దాసండ్ల రాజన్న హాజరై మాట్లాడారు. బీడీలు చుట్టే ప్రతి కార్మికురాలికి పెన్షన్లు మంజూరు చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని , అట్లనే అర్హులైన బీడీ కార్మికులకు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని, ప్రభుత్వాధికారులకు డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం చేసి వారి సమస్యలు పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీడీ అండ్ శిగర్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ గ్రామ కమిటీ నాయకులు జంగిలి వనిత, నల్లపు మహేశ్వరి, కొట్టు లక్ష్మి, పెంకర్ల సత్తవ్వ, బీడీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 02,

మధిర మండలం నాగవరప్పాడు గ్రామంలో మాజీ ఎంపీటీసీ తోక రాజ రాజేశ్వరి, వెంకయ్య దంపతుల కుమార్తె, కుమారుడు నూతన వస్త్రాలంకరణ వేడుకకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు హాజరై చిన్నారులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను కానుకగా అందించారు....ఈ కార్యక్రమంలో ప్రసాద్, వెంకయ్య పాల్గొన్నారు.



## ప్రధాని మోది చిత్రపటానికి పాలాభిషేకం

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జనవరి 2 మెదక్ జిల్లా

పీఎం కిసాన్ సమ్మన్ నిధిని ఎకరాకు రూ. 6000 నుంచి 10000 కు కేంద్రం పెంచిన సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో గురువారం చిన్న శంకరంపేట పట్టణ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోది చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడు సతీష్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు)



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.02) జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నూతన సంవత్సర సందర్భంగా బుధవారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నూతన సంవత్సరం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం

వెల్దండ,జనవరి,03(జనసముద్రం న్యూస్)

వెల్దండ మండల్ పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాయితి మధుకర్ రెడ్డికి మంజూరైన 34,000 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి మరియు రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాసింగ్ బాధ్యత కుటుంబానికి అందజేశారు,అనంతరం ఎమ్మెల్యే నారాయణరెడ్డి,సొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాసింగ్ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం బాగోలేక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ,దుబ్బతండ శ్రీను నాయక్, వరికుప్పల ఆంజనేయులు,అనిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

## గ్రామైక్య సంఘాల సభ్యులు "ఆరోగ్య మహిళ"ను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..

జనసముద్రం న్యూస్:(జనవరి 02)హుజురాబాద్ ప్రతినిధి.గ్రామైక్య సంఘాల సభ్యులు ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.తిమ్మాపూర్ మండలంలోని ముక్తపల్లి గ్రామ పంచాయితీ ఆవరణలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్యాంపును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు.క్యాంపు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి రిజిస్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడుతూ 45 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రతి మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు .గ్రామం లోని ప్రతి మహిళకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు జరగాలని,ఆ దిశగా గ్రామ సంఘాల సభ్యులు అవగాహన తీసుకురావాలని కోరారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే కాకుండా మారుమూల గ్రామాల్లోనూ క్యాంపులు నిర్వహించి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయాలని వైద్య ఆరోగ్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారిని గుర్తించి వైద్య సహాయం అందించాలని తెలిపారు.ఈ క్యాంపులో జిల్లా కలెక్టర్ హిమోగ్లోబిన్ పరీక్ష చేయించుకున్నారు. అంగన్వాడీ కేంద్రం సందర్శన ముక్తపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా సందర్శించారు.పిల్లల హాజరు, నమోదు రిజిస్టరును పరిశీలించారు.బోధిస్తున్న సిలబస్ గురించి అంగన్వాడీ టీచర్ ను అడిగారు.



సరఫరా అవుతున్న పోషకాహారం పరిశీలించారు.అంగన్వాడికి పిల్లల హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు.గృహ సందర్శనలు చేసి తల్లిదండ్రులకు అంగన్వాడి సేవల గురించి అవగాహన కల్పించాలన్నారు.గర్భిణీ, బాలింతలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ,ఎంపీడీవో విజయ్ కుమార్,కోఆర్డినేటర్ సనా పాల్గొన్నారు.

## పత్రికలు వీరోచిత, రాజీలేని పోరాటం కొనసాగిస్తున్నాయి

### - సిపిఐ నాయకులు యంగల ఆనందరావు, తూము రోషన్ కుమార్.

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జనవరి 2 :- సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పత్రికలు వీరోచిత, రాజీలేని పోరాటం కొనసాగిస్తున్నాయని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషనన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ప్రజాపత్రం పత్రిక క్యాలెండర్ ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర, ప్రజాస్వామ్యం కోసం మన దేశ ప్రజలు సాగించిన సుదీర్ఘ పోరాటంలో శత్రువులకు వ్యతిరేకంగా, బలమైన ఆయుధంగా పత్రికలు ఘనమైన పాత్రను నిర్వహించాయని అన్నారు. ముఖ్యంగా కమ్యూనిస్టు పత్రికలు ప్రజల పక్షాన నిలిచి పోరాటం సాగించాయని, ప్రజాపోరాటాల్లో కమ్యూనిస్టు పత్రికల చరిత్ర ముడిపడి ఉందని అన్నారు. కమ్యూనిస్టు పత్రికలు పాలకుల అణచివేత విధానాలకు గురయ్యాయని, చరిత్రను తిరగవేస్తే, ఎంతటి పాశవిక అణచివేతకు గురయ్యాయో, కోర్టు కేసులను ఎదుర్కొన్నాయో తెలుస్తుందని అన్నారు. దేశంలో జరిగిన విరోచిత పోరాటాలన్నింటిలో ఈ పత్రికల పాత్ర శ్లాఘనీయమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహరావు, ప్రజాపక్షం పత్రిక రిపోర్టర్ ఆకెన పవన్,



ముష్టికుంట్ల శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, చిరునోముల గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు, సిపిఎం నాయకులు ఉప్పర శ్రీను, దారగాని కృష్ణమూర్తి, ఏఐవైఎఫ్ మండల నాయకులు వై గిరి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కుంభం కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పొట్టోల శ్యామ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-హైదరాబాద్ లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.వారితో పాటు పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,భువనగిరి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,నియోజకవర్గ జనరల్ సెక్రటరీ సోమ శివ,యూత్ కాంగ్రెస్ బీబీనగర్ మండల్ అధ్యక్షులు కోలన్ నిఖిల్ రెడ్డి ఉన్నారు.



## సాయి సన్నిధిలో కామదేనువు హెూమం

జనవరి 2 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సన్నిధిలో గురువారం కామధేనువు హెూమం నిర్వహించారు. ముక్కామల క్షేత్రాధిపతి శ్రీధర్ స్వామి అధ్వర్యంలో జరిగింది.. ఈ కార్యక్రమంలో చైర్మన్ మంచికంటి. ధనుంజయ పావని దంపతులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు, భక్తులు, వేద బ్రాహ్మణులు, తదితరులు ఉన్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదలతో పాటు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. నూతన సంవత్సరం , గురువారం కావడంతో భక్తులు పోటెత్తారు.



## జనసముద్రం న్యూస్ క్యాలెండర్ ని ఆవిష్కరించిన బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో జన సముద్రం న్యూస్ క్యాలెండర్ ని ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.వారితో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు జక్కి నర్సింహ ఉన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబుకి శుభాకాంక్షలు తెలిపిన పావని జంగయ్య యాదవ్,మహేష్ గౌడ్

### - ఘట్కేసర్ మున్సిపాలిటీలో నిర్మిస్తున్న రైల్వే వంతెన పనులు వేగవంతం చేయాలని మంత్రిని కోరిన మున్సిపల్ చైర్మన్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.02)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-తెలంగాణ రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్.ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ మంత్రి ని గతంలో ఘట్కేసర్ మున్సిపల్ కి కేటాయించిన 10 కోట్ల నిధులు విడుదల చేయాలనీ కోరగా వెంటనే ప్రిన్సిపాల్ సెక్రటరీ దాన కిశోర్ కి వెంటనే ఫోన్ చేసి ఘట్కేసర్ మున్సిపాలిటీ కి నిధులు విడుదల చేయాలనీ తెలిపారు.అదేవిధంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పట్టణంలో నిర్మిస్తున్న రైల్వే వంతెన పనులు వేగవంతం చేయాలనీ కోరడంతో సంబంధిత కలెక్టర్ కి ఫోన్ ద్వారా తెలిపారు.ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,కౌన్సిలర్ కడుపోల మల్లేష్,ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు ముదిరాజ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## జంగ్గి (బి) గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### - ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా లాలయ్య మాదిగ, ఉపాధ్యక్షులుగా మేత్రి సాయిలు మాదిగ,

కంగ్టి ప్రతినిధి జనసంద్రం న్యూస్ జనవరి 2సంగారెడ్డి జిల్లా 02), నారాయణ ఖేడ్:నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని జంగ్గి (బి) గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్ మాదిగ,ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య మాదిగ,బి.సాయిలు మాదిగ,సహాయ కార్యదర్శి చిలుక గంగారం మాదిగ,తడ్కల్ క్లస్టర్ డప్పుల కళాకారుల ప్రధాన కార్యదర్శి లింగల గంగారం ఆధ్వర్యంలో జంగ్గి (బి) గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించారు.ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు గా జబ్బ లాలయ్య మాదిగ,ఉపాధ్యక్షులుగా మేత్రి సాయిలు మాదిగ,ప్రధాన కార్యదర్శిలుగా జె.తుకారాం మాదిగ,సహాయ కార్యదర్శి బి జీవన్ మాదిగ,గ్రామ కమిటీ సభ్యు లు జైపాల్,పీరయ్య,జబ్బా రమేష్,బాలయ్య,విట్టల్,సంజీవలు,జబ్బా ఆకాష్,జాన్ మాదిగ మారుతి, రవికుమార్,బాబురావు, ఈ కార్యక్రమంలో తడ్కల్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎర్రోళ్ల సాయిలు,సహాయ కార్యదర్శి సంగయ్య,ఘనపూర్ ప్రధాన కార్యదర్శి సాయిలు, బాన్సువాడ సలహాదారుడు జబ్బ నాని మాదిగ, మనోహర్,ఎర్రోళ్ల డేవిడ్,ఎర్రోళ్ల యోహాను, ఎమ్మార్పీఎస్ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ మహేంద్ర సంఘం కమిటీ ఎన్నిక

ఖానాపూర్ నియోజకవర్గం, జనవరి 02, (జన సముద్రం న్యూస్) జన్నారం:- జన్నారం మండలం, కామన్ పల్లి దేవుని గూడా మహేంద్ర సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఆ గ్రామాల సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గురువారం రెండు గ్రామాల మహేంద్ర సంఘం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని నియమించుకున్నారు. కామన్ పల్లి, దేవుని గూడా మహేంద్ర సంఘం అధ్యక్షులుగా ఓడిపల్లి సురేష్, ప్రధాన కార్యదర్శిగా నీలా నర్సింగం, కోశాధికారిగా కోడి జుట్టు రాజన్న, ప్రచార కార్యదర్శిగా ఓడిపల్లి వెంకటేష్,లను నియమించుకున్నారు. నూతనంగా నియమితులైన సభ్యులను ఆ గ్రామాల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆత్రం సుగుణక్క

ఖానాపూర్ నియోజకవర్గం, జనవరి 02, (జన సముద్రం న్యూస్) ఖానాపూర్ :- కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మండల అధ్యక్షుడు దొనికిని దయానంద్ మామ ఓడ్నాల భీమన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క బుధవారం మస్కాపూర్ లోని వారినివాసానికి వెళ్లి పెద్ద కర్మ కార్యక్రమానికి హాజరై ఓడ్నాల భీమన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంభ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ గంగ నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నందుర్తి శ్రీనివాస్, గుడాల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే జూలకంటి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలుగు తమ్ముళ్లు

జనసముద్రం న్యూస్, మాచర్ల జనవరి 2.

మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ నందు గల వివిఎన్ గార్డెన్ లో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాచర్ల పట్టణంలోని 10వ వార్డ్ యూత్ ప్రెసిడెంట్ పత్తిపాటి నాగేంద్ర ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉప్పుతోళ్ల చెన్నకేశవులు, ఎస్ కే.నాగుల, ఎస్ కే.జానీ, బత్తుల శంకర్, మంగమ్మ, సైదులు, అమర్, ఆనంద్, హనుమంతు, ప్రవీణ్, ఆరె వెంకటేశ్వర్లు, టి వెంకటేష్, పీట్ల రామంజి, బాలు, నవీన్, అంజి, కృష్ణ ఉన్నారు.



## చిట్లూరు గ్రామంలో పలువురిని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి

రామాపురం జన సముద్రం న్యూస్ జనవరి 2

రామాపురం మండలం చిట్లూరు గ్రామంలో పలువురిని గురువారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. చిట్లూరు గ్రామంలోని చెని కాయల పల్లెకు చెందిన వైఎస్ఆర్ సిపి నాయకులు. గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి తల్లి చంద్రావతమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుచున్నారు. ఆమెను శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్యపరిస్థితులనడిగి తెలుసుకున్నారు. మజ్జిగ వాండ్లపల్లెలో వైఎస్ఆర్ సీపీ కార్యకర్త ఈశ్వర్ రెడ్డి పెరాల్సిస్ కు గురై చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి పొందుచున్నారు. ఇతనిని శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూమారపు రామంజులు ఎంపీటీసీ ఇడగొట్టు నరసింహులు సీనియర్ నాయకులు మార్పూరి అదిరెడ్డి అయోధ్యపురం శంకర్ రెడ్డి. నాగిరెడ్డి నారాయణ రెడ్డి గాలివీటి రమంజులు రెడ్డి మాజీ ఎంపీటీసీశివ , యువ నాయకులు మజ్జిగ పాల్ రెడ్డి మజ్జిగ సతీష్ కుమార్ రెడ్డి .వుతుకురి ఈశ్వర్ రెడ్డి మాజీఫీల్డ్ అసిస్టెంట్ ఓబులేసు. సాంబశివ మణికంఠ చిన్నరెడ్డయ్య గంగాధర ,రవి ప్రసాద్ ఓబులేసు పత్తి వెంకటేష్ పొసల

# ఘనంగా ముగిసిన తూర్పు తిరుమలేశుని ద్వితీయ బ్రహ్మోత్సవాలు

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,జనవరి:02తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి ద్వితీయ బ్రహ్మోత్సవాలు కనుల పండుగగా కనివినిఎరగనిరీతిలోజరిగి ఘనంగా ముగిసాయి.చివరిరోజు ఉదయం సుప్రభాత సేవ మొదలుకొని పవళింపు సేవ వరకు అన్ని కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర కోలాట బృందంవారిచే ప్రదర్శింపబడిన కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పదవరోజు ఉదయం స్త్రీమూర్తులచే బిందులతో కోనేరు నుండి తీసుకెళ్లిన జలము తో స్వామివారికి అభిషేకం చేశారు. తరువాత అయ్యవారికి చక్రస్థానంచేయించి మహా పూర్ణావతి,గోదాదేవికల్యాణంనిర్వహించి “మహారథంపై” శ్రీవారు గ్రామ పురవీధుల్లో భక్తుల దర్శనార్థం ఊరేగారు. సాయంత్రం తెప్పోత్సవసేవ, స్వామివారి పవళింపు సేవతో బ్రహ్మో త్సవాలు ముగిసాయి. ఈ బ్రహ్మోత్సవాలులో పాల్గొన్నభక్తులు,గ్రామస్తులు, ఈ ఉత్సవాలు జరిగిన తీరును కొనియాడారు, ఈ పది రోజులపాటు నిర్విరామంగా ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఎంతమంది భక్తులు వస్తే అందరికీ అన్న ప్రసాదం అందించడం .భక్తులకు ఎటువంటి అసౌకర్యంకలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంపట్ల సం తోషంవ్యక్తం చేశారు. అనంతరంకమిటీ వారు మాట్లాడుతూ ఈ ఉత్సవాలు ఇంత వైభవంగా జరగడం చాలా ఆనందదాయకమని ఇది ఏ ఒక్కరి వల్లో అయ్యే పని కాదని ఆ స్వామివారి ఆశీస్సులతో, భక్తులందరి సహాయ సహకారాలతో ఇంత ఘనంగా జరఎ౼గలిగామని మున్ముందు ఆ స్వామివారి ఆశీస్సులతో ఇలాగే కొనసాగిస్తామని ఈ ఉత్సవాలకు సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



# తొలి ఖో ఖో ప్రపంచ కప్ పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

### డిల్లీలో అట్టహాసంగా తొట్ట తొలి ఖోఖో ప్రపంచ కప్ వేడుక

అమరావతి, జనసముద్రం డైలీ న్యూస్జనవరి,02: భారత్ వేదికగా జనవరి 13%-%19వ తేదీల మధ్య ఖో ఖో ప్రపంచ కప్ ప్రారంభం కానున్న నేపథ్యంలో సచివాలయంలోని రవాణా, యువజన, క్రీడాలశాఖ మంత్రి వారి కార్యాలయంలో అద్దంకి మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఖో ఖో అసోసి చైర్మన్ బీ.సీహెచ్ గరటయ్య అధ్వర్యంలో ప్రపంచ కప్ పోస్టర్ ను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. దేశ రాజధానిలో ప్రపంచ కప్ నిర్వహిస్తుండటాన్ని మంత్రి ప్రశంసించారు. ఈ ఆట ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తుండటం చూసి ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.వారం రోజుల పాటు జరిగే ఖో ఖో ప్రపంచ కప్లో టోర్నమెంట్లో 21 పురుషుల, 20 మహిళల జట్లు పోటీపడతాయి. మొత్తం 24 దేశాల జట్లు టోర్నమెంట్ కోసం భారత్కు వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖో ఖో అభిమానులకు ఈ ఆటలోని అనుభవాన్ని ఈ టోర్నమెంట్ అందించనుందని, ఆటగాళ్లందరికీ సమాన అవకాశాలను అందించడంపై దృష్టి సారిస్తోందని అందుకే, పురుషులు, మహిళలు ఇద్దరికీ సమాన వేదికను ఏర్పాటు చేశామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





## సఫ్దర్ హష్మీ తన యొక్క ప్రదర్శనల ద్వారా ప్రజలలో పోరాటాల స్పూర్తిని నింపాడు

### నివాళులు అర్పించిన కళాకారులు

జనసముద్రం న్యూస్,కరాస,విశాఖపట్నం,జనవరి2 హష్మీ36 వ వర్ధంతి ప్రజానాట్య మండలిజిల్లా కార్యాలయంలో జరిగింది ఈ కార్యక్రమంలో కంచరపాలెం డివిజన్ నాయకులు విజయ, మహేంద్ర తెలుగు రమణ ఎం నాగేశ్వరరావు జే వి వి నాయకులు శేషగిరి, మహిళా సంఘం నాయకులు సుమిత్ర పాల్గొన్నారు ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు అరుంజి, స్టీల్ ప్లాంట్ పోరాట నాయకులు సిఐటి యు నాయకులు భానుమూర్తిగారు హష్మీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు,హష్మీ స్పూర్తి తో తాము వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేఖంగా పోరాటం చేస్తున్నామని తమ యొక్క నివాళి సందేశంలో భానుమూర్తి చెప్పారు,అనంతరం ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు తెలుగు రమణ మాటలడుతూ హల్ల బోల్ నాటిక ద్వారా హష్మీ ఆనాడు కేంద్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు కు తన యొక్క నిరసనను తెలియజేసేవారని తెలుగు తన యొక్క నివాళి సందేశంలో పేర్కొన్నారు,,అనంతరం అరుంజీ మాట్లాడుతూ సఫ్దార్ హష్మీ కి తనకు వున్న పరిచయాన్ని వివరించారు,,



## శ్రీ అనంతపురం గంగమ్మ తల్లిని దర్శించుకున్న ఆర్డీవో ఏ శ్రీనివాస్

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 2

లక్కిరెడ్డిపల్లి పల్లి మండలం అనంతపురం గ్రామం లో వెలసిన అనంతపురం గంగమ్మ తల్లిని అన్నమయ్య జిల్లా ఆర్డీవో ఏ శ్రీనివాస్ దర్శించుకోవడం జరిగింది ఆర్డీవో ను దేవాలయం ఈవో శ్రీనివాసులు మండల టిడిపి యువ నాయకుడు, యనమల మదన్మోహన్ ఆర్డిఓను ఆహ్వానించి పూలమాల వేసి శాలువా కప్పి ఆయన ను గౌరవించి ఆలయ విశిష్టతను తెలియజేశారు ఈ కార్యక్రమంలో యనమల మదన్మోహన్, ఆలయ ఈవో శ్రీనివాసులు, గురు స్వామి రమణ, జగిలి శివ, రౌతు రామ్మోహన్, గంగమ్మ తల్లి భక్తులు, తదితరులు పాల్గొన్నారు



## శాశ్వత భూ సమస్య పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు. ఆర్డిఓ A. శ్రీనివాస్

### ముఖ్య అతిథిగా పాల్గొన్న యనమల మదన్ మోహన్

లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ జనవరి 2 లక్కిరెడ్డి పల్లి మండలం అనంతపురం గ్రామంలో గురువారం నాడు రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని అందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఇందులో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారన్నారు. మండలం యువ నాయకుడు మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని గతంలో జరిగిన భూ అవతవకలపై విచారణ జరిపి నిజమైన లబ్ధిదారులకు అధికారులు న్యాయం చేయాలని ఇది ప్రజల ప్రభుత్వంని ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడడం అధికారుల బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్ గారితో పాటు రెవెన్యూ, సచివాలయం సిబ్బంది మరియు గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## దివ్యాంగుడికి కంబాల శ్రీనివాసరావు 5,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం

గోకవరం జనసముద్రం న్యూస్ జనవరి :02

ఓ దివ్యాంగుడి సైకిల్ మరమ్మతుల కోసం విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన ధనాలకోట నానాజీ అనే దివ్యాంగుడి మూడు చక్రాల సైకిల్ పాడైపోయింది. సైకిల్ మరమ్మత్తులు చేయించుకోవటం కోసం సహాయం చేయాలని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావుని కోరగా స్పందించిన ఆయన 5,000 వేలు రూపాయలను రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప ద్వారా దివ్యాంగుడు నానాజీకి గోకవరంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ కేవలానంద లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం నందు అన్నదాన మరియు హరికథ కాలక్షేపం



రామాపురం జనసముద్రం న్యూస్ జనవరి 2
అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం లోని శ్రీ కేవల నంద లక్ష్మీనారాయణ స్వామీజీ గురు పీఠము నందు నూతన సంవత్సర దినమున ఆరాధన మహోత్సవం శ్రీ ఆవు దూత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామీజీ పీఠాధిపతి చిన్నయ్య స్వామి వారి ఆధ్వర్యంలో ఆరాధన మహోత్సవం అన్నదాన కార్యక్రమం హరికథ కాలక్షేపం జరిగినది
ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## కొత్తిమీర రమేష్ గారి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి - జనసముద్రం డైలీ న్యూస్ జనవరి, 2
రాయచోటి పట్టణం పాత రాయచోటి లో కొత్తిమీర ప్రసాద్ గారి తమ్ముడు కొత్తిమీర రమేష్ గారు బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పుట్టినరోజు వేడుకకు హాజరైన గుమ్మనూరు నారాయణ



జనసముద్రం న్యూస్ జనవరి 02 ( గుత్తి )
గుంతకల్లు పట్టణం నందు గుమ్మనూరు గ్రామానికి చెందిన దాసరి తిరుమలేష్ తమ్ముడు కుమారుడు జన్మదిన వేడుకల్లో గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మునూరు నారాయణ కుటుంబ సమేతంగా పాల్గొని బాలుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు.

## తంటికొండ,గోపాలపురానికి బస్సు సౌకర్యం కల్పించండి ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందించిన వెంకటపతి



గోకవరం. జనసముద్రం న్యూస్ జనవరి :2
2 కోట్ల రూపాయలతో స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చొరవతో తంటికొండకు చక్కని రోడ్డు పూర్తయిందని, రోడ్డు పనుల నిమిత్తం ఆగిన ఆర్టీసీ సర్వీసులు మరలా పునరుద్ధించాలని ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం అందించిన తంటికొండ గ్రామ పార్టీ అధ్యక్షులు, తంటికొండ స్కూల్ చైర్మన్ నాగం వెంకటపతి. గోపాలపురం,ఇటుకాయలపల్లి,గాదెలపాలెం,తంటి కొండ గ్రామ విద్యార్థులతో,కొత్తపల్లి టిడిపి అధ్యక్షులు, స్కూల్ చైర్మన్ దిండి రాజుతో కలిసి అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకటపతి మాట్లాడుతూ మండల కేంద్రమైన గోకవరం రావడానికి ప్రధానంగా నాలుగు గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అందుకుగాను విద్యార్థులకు, ప్రజలకు ఆర్టీసీ బస్సు సౌకర్యార్థమే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆర్టీసీ అధికారులతో మాట్లాడటం జరిగిందని ఇదే విషయంపై అధికారులు సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

## మాల ధరించిన అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం పామిడి మండల కన్వీనర్ బొమ్మ మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో



జనసముద్రం న్యూస్ జనవరి 02 ( పామిడి )
స్థానిక పామిడి టిడిపి మండల కన్వీనర్ బొమ్మ మోహన్ పామిడి పట్టణంలో బైపాస్ రోడ్డులో ఉన్నటువంటి అయ్యప్ప స్వామి దేవస్థానం నందు గురువారం రోజున 220 మంది పైబడి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాల ధరించిన స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రమేష్ మృతిపట్ల సంతాపం తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి - జనసముద్రం డైలీ న్యూస్ జనవరి 2
వైఎస్ఆర్ సిపి నాయకుడు కొత్తిమీర ప్రసాద్ సోదరుడు రమేష్ బ్రెయిన్ స్ట్రోక్ తో బుధవారం అకస్మాత్తుగా మృతిచెందారు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పాతరాయచోటిలో రమేష్ బౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అతని మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు.

వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు,సుగవాసి శ్యామ్, బిసి సెల్ విజయభాస్కర్, గువ్వల జగదీష్, జగన్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## కాకతీయ న్యూస్ దినపత్రిక నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 1.
మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ నందు గల వివిఎన్ గార్డెన్ లో జరిగిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమంలో భాగంగా కాకతీయ న్యూస్ దినపత్రిక ఇంచార్జ్ కొత్తమాసు శ్రీరామ్మూర్తి మరియు పత్రికా బృందం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే చేతుల మీదుగా కాకతీయ న్యూస్ తెలుగు దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకతీయ న్యూస్ దినపత్రిక ఇంచార్జ్ కొత్తమాసు శ్రీరామ్మూర్తి మరియు పత్రికా బృందం పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం కాకూడదన్న చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి

ముక్కా వారి పల్లి, అప్పారావు సర్కిల్
జనసముద్రం న్యూస్ జనవరి 0 2
ఆంధ్రప్రదేశ్ కడప అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి 02-01-2025 తేదీన కాలేజీ ఫీజు కోసం 25,000/ వేల రూపాయలు ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా
ఇటీవల పెనగలూరు మండలం, కొండూరు గ్రామ వాస్తవ్యులు పసుపులేటి పద్మ భర్త ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లో మరణించగా, అప్పటి నుంచి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పద్మజ ,వారి కుమారుడు కాలేజీ ఫీజు కొరకు ఆంధ్రప్రదేశ్ కడప అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి గారి శ్రీమతి ముక్కా వరలక్ష్మి వారికి బాధిత తెలుపుగా వెంటనే స్పందించి బాదిత పసుపులేటి.



పద్మజ వారికి 25,000/ వేల రూపాయలు ముక్కా కోపానంద రెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించిన కడప అర్బన్ డెవలప్మెంట్



అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గంటిడిపిపార్టీఇంచార్జ్ముక్కారూపానంద రెడ్డి వారు.

## ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ల పంపిణీలో అవినీతికి పాల్పడిన ఏఎన్ఎంపై సస్పెన్షన్ వేటు

రాయచోటి, జనసముద్రం న్యూస్ జనవరి 02:
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 31న జిల్లాలో ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా రాయచోటి మున్సిపల్ పరిధిలో... పెన్షన్ల పంపిణీ సందర్భంగా అవినీతికి పాల్పడుతున్నట్లు కొంతమంది నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి కి ఫిర్యాదులు అందాయి. ఈ విషయమై కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో విచారణ చేయగా... రాయచోటి మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు ఏఎన్ఎం 100 రూపాయలు చొప్పున పెన్షనర్ల నుంచి వసూలు చేసినట్లు తేలింది. అవినీతికి పాల్పడిన సదరు ఏఎన్ఎం ను వెంటనే సస్పెండ్ చేయాల్సిందిగా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ మరియు డిఎంహెచ్వోలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రాయచోటి మున్సిపల్ కమిషనర్ నివేదిక ఆధారంగా సదరు ఏఎన్ఎం ను డిఎంహెచ్ఓ సస్పెండ్ చేయడం జరిగింది.
పేదలకు ఆర్థిక భరోసా అందించే ఇటువంటి కార్యక్రమాలలో... ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితేకఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## వెల్దుర్తి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం పాల్గొన్న నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, జనవరి 2.
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం లో 2.1.2025 అనగా గురువారం ఎంపీలావుశ్రీకృష్ణదేవరాయలు,మాచర్లనియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఇరువురు కలిసి దావుపల్లి నుండి ఎర్రగొండపాలెం వరకు హైవే రోడ్డుకి మైసమ్మ గుడి దగ్గర శంకుస్థాపన చేశారు. అలాగే వజ్రాలపాడు గ్రామంలో సిసి రోడ్ల ప్రారంభోత్సవం, తర్వాత హనుమాపురం గ్రామంలో సిసి రోడ్లు, రామచంద్రాపురం తండాలోని సిసి రోడ్లను ప్రారంభించి శిరిగిరిపాడు గ్రామంలో సిసి రోడ్ల ప్రారంభోత్సవం, అనంతరం ఆంజనేయ స్వామి గుడి వద్ద జరిగిన సభలో పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఐటిడిఏ నూతన



కార్యాలయ భవనం శంకుస్థాపన కార్యక్రమం లోనూ, ఉప్పలపాడు మరియు మండాది గ్రామాలలో ఇటీవల పూర్తి అయిన సీసీ రోడ్లను ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల



రెవెన్యూ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, ఆయా గ్రామాల్లోని ప్రజలు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరికెపూడిసెల ప్రాజెక్టు పూర్తి చేసి తీరతాం : ఎంపీ, ఎమ్మెల్యే



జనసముద్రంన్యూస్ ,వెల్దుర్తి, జనవరి 2 .
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని వరికెపూడిసెల పల్నాడు ప్రజల



దశాబ్దాల నాటి కల. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పకుండా పూర్తి చేసి చూపిస్తామని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు మాచర్ల నియోజకవర్గంశాసనసభ్యులుజూలకంటిబ్రహ్మానంద రెడ్డి లావు పిల్లి నుండి యర్రగొండపాలెం వరకు చేపట్టబోయే హైవే రోడ్డు విస్తరణలో భాగంగా తెలియజేశారు. అలాగే వెల్దుర్తి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి వెల్దుర్తి మండల ప్రజల నోరు తీపి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రులను ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్
//ప్రతినిధి జనవరి 2 జమ్మికుంట)
జమ్మికుంట పట్టణంలో గురువారం రోజున రిషిక పిల్లల హాస్పిటల్, వనిత స్కిన్ క్లినిక్ ప్రైవేట్ ఆస్పత్రులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు. ఆసుపత్రిలోని వార్డులను మరియు ఫార్మసీ రూములను తనిఖీ చేశారు. ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు గురించి, పేషెంట్స్ కు సరైన సౌకర్యాలు కల్పించాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని అని అన్నారు.
ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడదని ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం



చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి ప్రతినిధులను హెచ్చరించారు. అలాగే ధర్మారం పల్లె దవాఖానను తనిఖీ చేయడంతో పాటు ధర్మారంలో జరుగుతున్న వందరోజుల టీబీ నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. టిబి నిక్షయ్ శివిర్ కార్యక్రమాలు తప్పనిసరిగా చేయాలని వైద్య సిబ్బందికి సూచించడంతోపాటు సమయపాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని ఒకవేళ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్య సిబ్బందిని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ విజయ్ కుమార్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్,డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి,ల్యాబ్ సూపర్వైజర్ చదువు కిరణ్, ఏఎన్ఎం కవిత తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ న్యూస్ దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన యాగంటి, పోలూరి

జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 2 .
మాచర్ల పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు మరియు మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు లు కాకతీయ న్యూస్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ న్యూస్ దినపత్రిక ఇన్చార్జ్ కొత్తమాసు శ్రీరామ్మూర్తి, రిపోర్టర్ లు బొట్ల శ్రీనివాసరావు ముక్కంటి పాల్గొన్నారు.





# సమాజాన్ని చదివినప్పుడే జీవితాలు ప్రభావితం అవుతాయి - సుమన జయంతి



జనసముద్రం న్యూస్,02 జనవరి,అనంతపురం విద్యాపరంగా స్కూల్ చదువులు నడకను మాత్రమే నేర్పుతాయి ,సాహిత్యం మనుషుల జీవితాలఎన్నో మలుపు తిప్పుతాయి .అందుకే సమాజాన్ని చదివినప్పుడే జీవితాలు ప్రభావితం అవుతాయని ప్రముఖ రచయిత్రి సుమన జయంతి అన్నారు.
నూతన సంవత్సర సందర్భంగా స్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్ వద్ద తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలుగు వెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి. సుమన జయంతి, అరసం ప్రధాన కార్యదర్శి ఏపి నాగేంద్ర ,అనంత సాహిత్య ప్రస్థానం అధ్యక్షులు గంగిరెడ్డి అశ్వర్ధరెడ్డి, ప్రముఖ కవులు డాక్టర్ అంకె రామలింగయ్య, డాక్టర్ ఎంఎన్ బృందా,రియాజుద్దిన్, ఆశ్రయ అనాధాశ్రమం నిర్వాహకులు ఎర్రగుంట్ల కృష్ణారెడ్డి, ఫైట్ ఫర్ రైట్స్ నాయకులు కే పి రాజు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నాయకులు కే. అల్తాఫ్ మాట్లాడుతూ మనం మాతృభాషను ఎంతగా ప్రేమిస్తున్నామో అలాగే పరభాషలను కూడా అంతే గౌరవించాలి, అందులో భాగంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు అందిస్తున్నామని , గతం మిగిలించిన బాధ్యతలను వర్తమానంలో పూర్తి చేయడానికి లక్ష్యంగాఈరోజునుగుర్తుచేసుకోవాలనిపిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్. పరమేశ్వర రావు, కే.ఎల్.యన్.ప్రసాద్, శంకర్, సాకే. సుధాకర్, ఎం. సాంబశివుడు,కె.సుబ్బరాయుడు,మీనా,జయరాములు ,చెట్ల.ఈరన్న,బాలయ్య, టి.ఎన్. రసూల్, తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.







# కె. యు. డి. ఏ చైర్మన్ రూపానంద రెడ్డి దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆశ్రమం స్వామి



ముక్కావారి పల్లి అప్పారావు సర్కిల్,
జనసముద్రం న్యూస్ జనవరి 0 2
ఆంధ్రప్రదేశ్ కడప అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ముక్కా వరలక్ష్మి దంపతులకు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ & జె డి యు ఎస్ జాతీయ అధ్యక్షులు & ఏ పి పి టి డి డి ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి 01-01-2025 న సాయంత్రం కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, ముక్కా .వరలక్ష్మి రెడ్డి దంపతుల వారికి వారి స్వగృహము నందు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి.

# ఎమ్మెల్యే జూలకంటి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలుగు తమ్ముళ్లు



జనసముద్రం న్యూస్, మాచర్ల జనవరి 2.
మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ నందు గల వివిఎన్ గార్డెన్ లో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాచర్ల పట్టణంలోని 10వ వార్డ్ యూత్ ప్రెసిడెంట్ పత్తిపాటి నాగేంద్ర ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉప్పుతోళ్ల చెన్నకేశవులు, ఎస్ కే.నాగుల, ఎస్ కే.జానీ, బత్తుల శంకర్, మంగమ్మ, సైదులు, అమర్, ఆనంద్, హనుమంతు, ప్రవీణ్, ఆరె వెంకటేశ్వర్లు, టి వెంకటేష్, పీట్ల రామంజి, బాలు, నవీన్, అంజి, కృష్ణ ఉన్నారు.


# ఎంపీ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాగేంద్ర, జానీ భాష

జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 2.
వెల్దుర్తి మండలంలోని దావుపల్లి నుండి ఎర్రగుంటపాలెం వరకు హైవే రోడ్డు విస్తరణ లో భాగంగా శంకుస్థాపన మరియు మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ను మాచర్ల 10వ వార్డు యూత్ ప్రెసిడెంట్ పత్తిపాటి నాగేంద్ర, 63వ బూత్ ఇంచార్జ్ ఎస్కే జానీ భాష మాచర్ల లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# అదుపుతప్పి లారీని ఢీకొన్న నాగార్జున పాల డైరీ వ్యాన్





(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి//
జనవరి 02 శంకరపట్నం)
శంకరపట్నం మండలం ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. హుజూరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వేగంగా వస్తున్న పాల వ్యాన్ లారీని ఢీకొంది. దీంతో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంలో వ్యాన్ డ్రైవర్ ను హుజూరాబాద్ ఆస్పత్రికి తరలించారు.

# ఎమ్మెల్యేమద్దిపాటికినూతన సంవత్సరశుభాకాంక్షలుతెలిపి ఆర్యవైశ్య చైర్మన్ దుండి రాకేష్ ప్రమాణ శ్రీకార ఆహ్వానం అందజేసిన ఇమ్మడి రత్నాజీ



(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి)
గోపాలపురం, జనవరి 2:
గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు కి ఈ నెల 5వ తేదీన జరిగే రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్ వారిప్రమాణ స్వీకార ఆహ్వాన పత్రికను శాసనసభ్యులుకి ఆర్యవైశ్య సంఘం తరపునఅందజేసి,అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియజేసిన, గోపాలపురం నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు, ఇమ్మడి రత్నజి. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం విజయంలో గోపాలపురం ఆర్యవైశ్య సంఘాలుగా విజయంలో భాగస్వాములుగా ఉన్నారని వారి పిలుపుమేరకు నూతన ఆర్యవైశ్య చైర్మన్ దుండి రాకేష్ కార్యక్రమంలో పాల్గొనేందుకు పిలుపు అందజేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియపరచినందుకు ఇమ్మడి రత్నాజీఆర్యవైశ్యుని అభినందించారు .

# సొసైటీ చైర్మన్ పదవి రేసులో గంధం మల్లయ్య ఎంపిక దాదాపు ఖరారు



జనసముద్రంన్యూస్, జనవరి 2.
వెల్దుర్తి మండల సొసైటీ చైర్మన్ పదవి రేసులో గంధం మల్లయ్య పేరు దాదాపుగా ఖరారు అయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి, జనసేనపార్టీనాయకులకుకృతజ్ఞతలు తెలియజేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram